REGD. NO. A 40 | విడి ప్రతి 0-20 న. పై | శుక్రవారం 29-7-60

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 32 * సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి * సంచిక 31

## రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షతకు శ్రీ అల్లూరి?

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారిని మంత్రివర్గంనుండి తొలగించినందువల్ల తమ శక్తికి ఎదురులేకుండా పోతుందని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు భావించినట్లుందిగాని, అదే తమకు తీరని చిక్కులు తెచ్చిపెడుతుందని వూహించినట్లు లేదు. ఎన్నికల సంఘం ఎన్నిక కారణంతో సుబ్బారెడ్డిని వెళ్లగొట్టగలిగారేగాని, ఆ ఎన్నికను నిల్పుకోలేకపోయారు. అట్లనే రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షత, మంత్రివర్గము అస్థిర పరిస్థితులలో పడిపోయినవి. ఊహించకుండా సంభవించిన యీ పరిణామాలను ఎదుర్కొనుటకు సత్యనారాయణరాజుగారు మంత్రిత్వాన్ని వదలుకొని, రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షతను చేపట్టాలనే ఆలోచనలో వున్నాడని 'విశాలాంధ్ర' పత్రిక హైదరాబాదు విలేఖరి వ్రాస్తున్నాడు. ఆంధ్రరాజకీయాలలో యీ రెండేళ్లలో ఎన్నెన్ని విచిత్రాలు, విపరీతాలు జరుగుతాయో చూడవలసివున్నది.

### ఎన్నికలసంఘం ఎన్నిక రద్దుకారణంగా

# మంత్రివర్గానికిఅప్రతిష్ఠ: రాష్ట్రకాంగ్రెస్అధ్యక్షతకు అస్థిరత్వం: ముఖ్యమంత్రిత్వం మారకపోయినా, మంత్రివర్గ పునర్నిర్మాణం?

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలు, రాజకీయ పరిణామాలు అనుకున్న ప్రకారం జరుగుతున్నాయి. సంజీవరెడ్డిగారి సలహాను కాదని బ్రహ్మానందరెడ్డిగారిని ముఖ్యమంత్రి కాకుండాచేసిన అల్లూరి సత్యనారాయణ రాజుగారు తమ భవిష్యత్తు, సంజీవయ్య మంత్రివర్గ భవిష్యత్తునుగూర్చి ఆలోచించుకో వలసిన స్థితి ఏర్పడింది. తమ ఓటమిని సంజీవరెడ్డిగారు సులభంగా విస్మరిస్తారని ఆశించిన వారికి మరోసారి కనువిప్పు అయింది. తగు సమయంకోసం కాచుకొని కూర్చున్నట్టుగా కాంగ్రెసు అధ్యక్షుడు, రాష్ట్రకాంగ్రెసు ఎన్నికల సంఘానికై జరిగిన ఎన్నికల పద్ధతి, దానిపై శ్రీ ఆనం సంజీవరెడ్డి మొదలైన వారు చేసిన ఫిర్యాదులను ఆధారంగా తీసుకొని తమ అస్త్రాన్ని ప్రయోగించారు. పండిత పంత్ ఆమోదాన్ని ముందుగానే నీలంవారు పొందివున్నారు కాబట్టి, ప్రదేశ్ కాంగ్రెసువారు కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి అపీలు చేసుకున్నా ప్రయోజనం వుండక పోవచ్చు. వారికి ఈ విరి పలువుకొన డానికి కొంత సమయం లభించవచ్చును.

కాంగ్రెసు అధ్యక్షుడు జులై 23వ బెంగుళూరు వెళ్తూ బేగంపేట విమానాశ్రయంలో రెండు గంటలు ఆగారు. ఆ సందర్భంలో ఆయన్ను చూడడానికి వచ్చిన వారిని పరిశీలిస్తే, ముందు జరగబోవు సంఘటనలకు నాందీప్రస్తావన జరిగిందని విశ్వసించవచ్చును. వల్లూరు బసవరాజుగారు, కె. వి. నర్సింగరావుగారు (ఎన్నికల సంఘసభ్యులు) కాంగ్రెసు అధ్యక్షునిపట్ల తమ విశ్వాసాన్ని ప్రకటించారు. వీరుభయులుకూడా అల్లూరివారికి ఆరుమాసాలక్రితం ఈ విధమైన ప్రమాణాలు చేసినవారే. కె. వి. వారు ఆదిలో బ్రహ్మానందరెడ్డిగారుతప్ప మరెవరూ ముఖ్యమంత్రి కారాదని చెప్పినవారే. అందుకే వారిమంత్రి పదవి పూడింది. మళ్ళీ మంత్రి అవుదామనే తలంపుతో సంజీవయ్య, అల్లూరి, పిడతల రంగారెడ్డిగార్లపట్ల తమ ప్రగాఢభక్తిని, విశ్వాసాన్ని పదేపదే ప్రకటించారు. చివరికి మంత్రివర్గంలో స్థానంకాకపోయినా ఎన్నికలసంఘ సభ్యత్వం ఎన్నో ప్రమాణాలు చేసినపిమ్మట వీరికి లభించింది. దానితో తృప్తిచెందని వారి హృదయం ఇప్పుడు మళ్లీ సంజీవరెడ్డిగారిని వరించడంలో ఆశ్చర్యం లేదు. అలాగే వి. బి. రాజుగారు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షస్థానంకోసం ఆరాటపడిన రాజుగారు మరోమార్గం త్రొక్కడంలో వింతలేదు. కాని ఆశ్చర్యకరమైనది డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారుకూడా ఇప్పుడు సంజీవరెడ్డిగారి సుడారంలో చేరడం. సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి వీరిలో బద్ధమైన వైరం చెలరేగింది. ఆయన్నాస్థానంనుంచి కదిలించలేక చివరికి కాంగ్రెసునుంచికూడా వైదొలగారు చెన్నారెడ్డిగారు. చివరికి సంజీవరెడ్డిగారి పీఠం కదిలిన అనంతరం మళ్లీ కాంగ్రెసులోచేరారు. ఇలాంటి చెన్నారెడ్డిగారు సంజీవరెడ్డిగారితో యివాళ చేతులు కలుపుతున్నారంటే మన

### శుష్కవాగ్దానాలు: శూన్యహస్తాలు!

—o—

అగ్రతాంబూలం ఇరిగేషన్ మంత్రిదట!

శాసనసభలో మంత్రులుచేసే వాగ్దానాలు యెంతవరకు నెరవేరుతున్నాయో పరిశీలించుటకునియమింపబడిన సంఘం 1958 నవంబరునుండి 1960 మార్చివరకు తన నివేదికను సమర్పించిందట.

మంచినీళ్లమర్యాదగా వాగ్దానాలుచేసి, అమలు జరుపనివారిలో అగ్రతాంబూలం పి. డబ్ల్యు. డి. మంత్రిదట. వీరు 233 వాగ్దానాలు చేస్తే, 46 మాత్రమే నెరవేరినవట! తర్వాత స్థానం విద్యామంత్రి శ్రీ రంగారెడ్డిగారి కొస్తుంది. వీరు 142 వాగ్దానాలు చేస్తే, 14 మాత్రం నెరవేరినవట. మిగతా మంత్రులుగూడా దాదాపు వీరితోటే పరిగెడుతారట.

కాని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు మాత్రం చేయగలిగేదే చెప్పాలనే పద్ధతిని అనుసరించినట్లున్నది. వీరు చేసిందే ఎనిమిది వాగ్దానాలైతే అందులో ఏడు చెల్లించారట. ఇందువల్లనేగదా ఏ ఆర్థికమంత్రీ పాపులర్ కాలేకపోయ్యేది!

### హైదరాబాదులేఖ

మా విలేఖరి

రాజకీయాల ధోరణి ఎటువున్నదో ద్యోతకమవుతుంది.

సొవలిస్టు ఆరోగ్యమంత్రి వి. వి. జి. రాజుగారికికూడా అల్లూరివారి నాయకత్వంపట్ల వైముఖ్యం ఏర్పడిందని చాలావరకు విశ్వసనీయంగానే తెలుస్తున్నది. రాజ్యసభకు, శాసనమండలికి అభ్యర్థులనిర్ణయం మొదలు కొన్ని మైనింగులైసెన్సులుయిచ్చే విషయాల వరకు మంత్రివర్గంలోని బలమైనమనిషిలో రాజుగారికి అభిప్రాయభేదాలు తీవ్రంగా దినదినం యేర్పడుతున్నాయనీ, వైద్యం ఆరోగ్యశాఖలో అవినీతినిర్మూలనకై ఆయన

—[illegible] 7-వ పేజీలో


ఒకసారి కట్టిచూడండి



రాయవరపు శంకరయ్య అండ్ సన్సు

CLOTH MERCHANTS

ట్రంకురోడ్డు | టెలిఫోన్ : 138 | నెల్లూరు




- కనిగిరి పంచాయతీలో పౌరసమితికి మెజారిటీ
- కమ్యూనిస్టుపాలనలో మురికికూపమైనకోవూరు
- వాకాడుహాస్టలు క్రొత్తభవనాల ప్రారంభోత్సవం
- కావలి-పుచ్చలపల్లి వెంకటసుబ్బారెడ్డికాలధర్మం

## కనిగిరి ఎన్నికలు

18 తేది జరిగిన పంచాయతీ ఎన్నికలలో, పౌరసమితి చేరుతో పోటీచేసిన కాంగ్రెస్‌వాది, న్యాయవాది శ్రీ దేవిరెడ్డి లక్ష్మిరెడ్డి వర్గానికి మెజారిటీ వచ్చింది. వీరికి 7 స్థానములు; రాష్ట్రకాంగ్రెస్ సభ్యుడు శ్రీ బి. రామసుబ్బారెడ్డి వర్గానికి 4 స్థానములు వచ్చినవి. గెలిచినవారి వివరం—

పౌరసమితి:— యస్.యం. గౌస్, యస్. రవూఫ్ (3, 4 వార్డులు); వి. సి. పుల్లయ్య (5వ వార్డు); దమ్మ జయరావు (7, 8 వార్డుల రిజర్వుడు), డి. లక్ష్మిరెడ్డి, ఎక్. బసవయ్య (9, 10 వార్డులు); యస్. అల్లిసాహెబ్ (11వ వార్డు).

కాంగ్రెస్:— బి. రామసుబ్బారెడ్డి, కూడూరి యానాది (1, 2 వార్డులు) గాదం శెట్టి చెన్నయ్య (6వ వార్డు); వి. వి. కోం డయ్య (7–8 వార్డుల జనరల్).

అధ్యక్ష ఎన్నిక బహుశా ఆగస్టు 7 తేది జరుగవచ్చునని తెలుస్తున్నది.

ఈ ఎన్నికలలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓడిపోయాడు. ఆ ఓటమి కాంగ్రెసేతరునితో కాదు, కాంగ్రెస్ వాది తోనేగావడం గమనార్హం.

నేను విచారించినంతవరకు యీ ఎన్నికలలో రాజకీయాల ప్రసక్తి ఏమాత్రంవున్నట్లు లేదు. కేవలం వ్యక్తిగతమైన అభిప్రాయభేదాలతో కాంగ్రెస్‌వాదులు పోట్లాడుకున్నారు. కనిగిరివంటి కమ్యూనిస్టు ప్రభావం గల ప్రదేశంలో కాంగ్రెస్ వాదులందరూ సమైక్యంగా వున్నప్పుడే గెలుపు కష్టసాధ్యం. అలాంటప్పుడు కాంగ్రెస్ వాదులలో అనైక్యతవస్తే, ఫలితాన్నిగూర్చి చెప్పవలసిన అవసరంవుండదు. అయితే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోటీచేసిన పౌరసమితి నాయకత్వం కూడా కాంగ్రెస్‌వాదిదే కాబట్టి అంత చింతించవలసిన అవసరం లేదు. జిల్లా కాంగ్రెస్ పెద్దలు స్థానిక కాంగ్రెస్‌వాదుల సమైక్యతకు గట్టి కృషిచేయగలిగితే, కనిగిరి మేజరు పంచాయతీ కాంగ్రెస్ చేతిలోవుండ గలదు. ఈకృషికి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డిగారు పూనుకోవడం వాంఛనీయం. —మా. వి.

## కోవూరు పంచాయతీ

ఈ పంచాయతీలో కమ్యూనిస్టులు అధికారానికివచ్చి సంవత్సరమైంది. కాని గ్రామ పారిశుధ్యం విషయంలో, యితర విషయాలలో యింత అధ్వాన్నంగా, "భూమ్యాములు" వున్నప్పుడుగూడా లేదు. వీధులలో అడ్డంగా పారుతున్న మురికినీటి కాలువలు, ఎటువైపుచూచినా చెత్తదిబ్బలతో టవున్ నరకకూపము అనిపిస్తుంది. దాదాపు 20 వేల జనాభాగల కోవూరుకు, మంచినీరు కోలుటకు ఒక్కటినుండి మాత్రమే వుండగా, అది కూడా తెలంగాణాలనుండి ఒక్క రైతుతో నడుస్తున్నది.

కిందటిసంవత్సరం ఎరువుల వేలంవలన 2 వేల రూపాయల ఆదాయం వచ్చేది. ఈ సంవత్సరం వేలమే లేదు. కారణం, యిదివరలో ఎరువంతా ఒకచోటచేర్చి పెడుతుండగా, యీ సంవత్సరం ఎచ్చటికచ్చట దిబ్బలు పోయగా, ఎవరికి దొరికింది వారు తీసుకు పోయి, పంచాయితీకి కట్టడు ఎరువుమిగల లేదు. చెత్తబండ్లు చేయించివుంటే యీ నష్టం జరిగివుండేది గాదు.

పంచాయతీఆఫీసు క్రొత్తభవన నిర్మాణ సందర్భంలో, పాతభవనం కంచనుశిక్ష గా

—కొరవ రి.వ వేదిలో



3 తేది మల్లాం ఆరోగ్యకేంద్ర ప్రారంభోత్సవ చిత్రం. జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి; దక్షిణభారత మైకాగని యజమానుల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ దువ్వూరు జయరామరెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మినరసారెడ్డి గారలను చిత్రంలో చూడవచ్చు.

నవభారత నిర్మాతలు

## ప్రణాళికకోసం పొదుపు



గుజరాతులోని రాజకోట వాస్తవ్యుడైన ఒక కళాశాలా విద్యార్థి. భీఖాలాల్, బక్షీ అనే అతడు విద్యార్జనతో బాటు ధనార్జనకూడా చేసేందుకు ఒక క్రొత్త ప్రయత్నం మొదలుపెట్టాడు. ధనార్జన అంటే తనకూ, తన దేశ భవిష్యత్తుకూ కూడా ప్రయోజనకరం కాగల పద్ధతి అతనిది.

చిన్న మొత్తాల పొదుపు పథకానికి ఏజెంటుగా చేరి, నిత్యమూ కొంత సేపున్నూ, వేసవి సెలవులలోనున్నూ పనిచేశాడు. ఆరు నెలల్లో అతనికి ఏజెంటు కమీషనుక్రింద రు. 1,800 లు లభించింది!

పొదుపు చేసే అలవాటును ప్రజలలో ప్రోత్సహించడంద్వారా బక్షీ వంటి యువకులు నవభారత నిర్మాణానికి ఎంతో దోహదం చేస్తున్నారు.

ప్రణాళిక ద్వారానే
సంపదు, శ్రేయస్సు

ప్రణాళిక కోసం కృషి చేయండి-
ప్రణాళిక కోసం పొదుపు చేయండి

DA/60/202

